## క్లుప్తంగా

### సహకార సంఘం ఏర్పాటు చేయాలని వినతి



విప్‌కు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

ధర్మపురి: మండలంలోని నేరెళ్లలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు సోమవారం ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. 1968 నుంచి 2004 వరకు నేరెళ్లలో పీఏసీఎస్ ఉండేదని సిబ్బంది కొరతతో ధర్మపురి పీఏసీఎస్‌లో విలీనం చేశారని గుర్తు చేశారు. తమ గ్రామంలో తిరిగి సహకార సంఘాన్ని ఏర్పాటు చేస్తే రైతులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాజేషం,డైరెక్టర్ జాజాల లక్ష్మి, నాయకులు జాజాల రమేష్,రెడ్డవేణి సత్యం, కాసారపు బాలగౌడ్, పురంశెట్టి మల్లేషం, రాజాగౌడ్, తిరుపతి,రాజన్న,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

### ముత్యంపేటలో సహకార సంఘం ఏర్పాటుకు..

మల్యాల: కొండగట్టు మూలమలుపు నుంచి గుడిపేట వరకు తారు రోడ్డు వేయాలని, ముత్యంపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఏర్పాటు చేయాలని ముత్యంపేట గ్రామ రైతులు సోమవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతిపత్రం సమర్పించారు. కొండగట్టు మూలమలుపు నుంచి గుడిపేట వరకు తారు వేయడంతో మల్యాల, తాటిపల్లి, సర్వాపూర్, మ్యాడంపల్లి, మానాల, లంబాడిపల్లి గ్రామాల ప్రజలకు అనువుగా ఉంటుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే చొరవ తీసుకొని, తారు రోడ్డు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా ముత్యంపేటలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఏర్పాటు చేయాలని కోరారుకార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ సంత ప్రకాశ్ రెడ్డి, యాళ్ల అనంతరెడ్డి, రైతులు శ్రీధర్ రెడ్డి, కొమ్ముల మల్లారెడ్డి, జనిగ అంజయ్య, గంగారెడ్డి, సంత ప్రతాప్ రెడ్డి, చంద్రారెడ్డి, ఏయేటి హరి, తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి పోటీలకు మోడల్‌స్కూల్ విద్యార్థులు



విద్యార్థినులను అభినందిస్తున్న టీచర్లు

జగిత్యాలరూరల్: ఈ నెల 4న నిర్వహించిన జిల్లాస్థాయి ప్రతిభ పాటవ పరీక్షల్లో కండ్లపల్లి మోడల్‌స్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు అశ్రిత్‌వర్మ, ఆర్.మహతి అత్యంత ప్రతిభ కనబర్చారని పాఠశాల ప్రిన్సిపాల్ సరితాదేవి తెలిపారు. ఈనెల 21న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి ప్రతిభ పరీక్షల్లో వీరు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను సోమవారం వైస్ ప్రిన్సిపాల్ నగేశ్, ఉపాధ్యాయులు అభినందించారు.

### నాగులమ్మ ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు

కోరుట్ల రూరల్: మండలంలోని నాగులపేట శివారులోని నాగులమ్మ ఆలయంలో షెడ్డు నిర్మాణానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ రూ. 3.5 లక్షల ఎంపీ ల్యాండ్ నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు ప్రొసీడింగ్ పత్రాలను సోమవారం బీజేపీ కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు, రుద్ర శ్రీనివాస్ ఆలయ కమిటీకి అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సంఘ లింగం, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### విద్యుత్ సమస్యలుంటే తమ దృష్టికి తేవాలి



స్తంభం ఏర్పాటు చేసిన సిబ్బంది

కోరుట్ల రూరల్: మండలంలో ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే రైతులు, విద్యుత్ వినియోగదారులు తన దృష్టికి తెస్తే పరిష్కరిస్తామని ట్రాన్స్‌కో రూరల్ ఏఈ భూక్యా శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ మేరకు సోమవారం సాక్షి లో ప్రచురితమైన 'విరిగిన స్తంభాలు' కథనానికి స్పందించారు.కల్లూర్‌లో విద్యుత్ ఇప్పటికే స్తంభాలు ఏర్పాటు చేసి తీగల ఎత్తు పెంచామన్నారు. ఇతర చోట్ల కూడా తీగలు సరి చేస్తామని పేర్కొన్నారు. విరిగిన స్తంభాలు గుర్తించి రీప్లేస్ చేస్తామని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సమస్యలుంటే నేరుగా తనను సంప్రదించాలని కోరారు.



## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

ఇబ్రహీంపట్నం: ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఇస్కాన్ టెంపుల్ అధ్యక్షుడు నరహరి ప్రభుజీ అన్నారు. మండలంలోని వేములకుర్తిలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి ఆలయంలో భగవద్గీతలోని పలు అంశాలు, మానవుడు ఉరుకుల పరుగుల జీవితం, మానసిక ప్రశాంతత గురించి వివరించారు. ముందుగా గ్రామంలో గ్రామ సంకీర్తనను నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ అంకతి రాజన్న, నాయకులు సున్నం సత్యం, పెంట లింబాద్రి, ఇస్కాన్ టెంపుల్ బృందం సభ్యులు నిత్యానంద స్వరూప్ దాస్, నటవర నరేష్ దాస్, గోవర్ధన్, అనిల్ వెదాంగ్, ప్రణయ్ , ఆలయాల కమిటీ అధ్యక్షుడు మల్లయ్య, సభ్యులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకుల సంబురాలు

కథలాపూర్: ఈనెల 26 నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో మండలకేంద్రంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. బస్టాండ్ వద్ద టపాసులు కాల్చి, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాయితి నాగరాజు, ఎం.డీ అజీమ్, మోహన్, మ్యాదరవేని రాజు తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి: భీమారం మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్దేత్తున సంబరాలు నిర్వహించారు. భీమారం-కమ్మరిపేట గ్రామాలకు 33/11కేవి సబ్‌స్టేషన్ మంజూరు చేసినందుకు, జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్నందున సోమవారం కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి,మాజీ సర్పంచ్‌లు తోకల నర్సయ్య, బాలసాని లహరిక-మారుతి,ఒడ్యాడ్ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

జగిత్యాలరూరల్: రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతోందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి మోడల్‌స్కూల్‌లో రూ.21 లక్షలతో నిర్మించే సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతం చేస్తుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రమాదేవి, ప్రిన్సిపాల్ సరితదేవి, డీఈ మిలింద్, ఎంపీవో రవిబాబు, ఎంఈవో గాయత్రి, ఏఈ రాజమల్లయ్య పాల్గొన్నారు.

**వాగుపై వంతెన నిర్మించాలలని వినతి**

జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామంలోని జంబులవాగు, కొత్తకుంట వాగులపై ఉన్న కల్వర్టులు శిథిలావస్థకు చేరుకున్నాయని, నూతన వంతెన నిర్మాణాలు చేపట్టాలని సోమవారం వెల్దుర్తి గ్రామానికి చెందిన రైతులు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు.

**రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెరగాలి**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన పెరగాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో రోడ్డు భద్రత మహోత్సవం 2025 సడక్ సురక్ష అభియాన్ జాగృతి కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల బారినపడకుండా వాహనదారులు తగిన జాగ్రత్తలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఎంవీఐలు వెంకన్న, రామారావు, అభిలాష్, రియాజ్, పాల్గొన్నారు.

**రూ.1.50 కోట్లతో పట్టణాభివృద్ధి**

జగిత్యాల: రూ.1.50 కోట్లతో పట్టణాభివృద్ధికి కేటాయించామని, పనులు సైతం జరుగుతున్నాయని, అలాగే ప్రతి వార్డులో 100 మంది నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇచ్చామని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. సోమవారం పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాలలో రూ.36 కోట్లతో మంచినీటి పైప్‌లైన్ పనులు జరుగుతుండగా ఎస్టీపీలకు రూ.5.80 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. పట్టణాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని, అలాగే జగిత్యాల యావర్‌రోడ్ నుంచి తిప్పన్నపేట, అనంతారం వరకు బ్లాక్‌స్పాట్ రోడ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ చిరంజీవి పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

కథలాపూర్: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 113 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు, 58 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సోమవారం పంపిణీ చేశారు. తాము అధికారంలోకి వచ్చాక సూరమ్మ ప్రాజెక్టు పనులు ప్రారంభించామన్నారు. గత ప్రభుత్వం రైతుబంధు కింద ఎకరాకు రూ.10 వేలు ఇస్తే.. కాంగ్రెస్ రూ.12వేల చొప్పున ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. ఈ నెల 26 నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ అవుతాయన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వినోద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పులి శిరీషా, డైరెక్టర్లు కారపు గంగాధర్, ఎం.డీ హఫీజ్, న్యావనంది శేఖర్, జవ్వాజి చౌదరి, గడ్డం చిన్నారెడ్డి, భైర మల్లేశం పాల్గొన్నారు.

## రోడ్డు పునరుద్ధరించాలని కమిషనర్‌కు వినతి

రాయికల్: పట్టణంలోని 1వ వార్డులో రోడ్డు పునరుద్ధరించాలని సోమవారం కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు. కాలనీలో దారి సరిగా లేకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నామని, గతంలో ఉన్న రోడ్డును పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పారిపల్లి మహేశ్‌కుమార్, ఆంజనేయులు, రాజేందర్, ఆశన్న, నరహరి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి

మల్యాల: తమకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు సోమవారం ఎంపీడీవో స్వాతికి వినతిపత్రం అందించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోను కలిసి, జనవరి 26 నాటికి రెండు జతల దుస్తులు, సబ్బులు, పనిముట్లు ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు కోరెపు మల్లేశం, ముప్పారపు పోచయ్య, దామెర్ల గంగారాం, డప్పు రవి, గంగన్న, సురేశ్, పిట్టల నర్సయ్య, గాజుల లచ్చయ్య, మానుపాట లచ్చయ్య పాల్గొన్నారు.



సారంగాపూర్: మండలంలోని లక్ష్మీదేవిపల్లి, అర్పపల్లి గ్రామాలకు సాగునీరందించే ఎస్సారెస్పీ 13 ఆర్ కాలువ నిండా పిచ్చిమొక్కలు పెరిగి, చెత్తాచెదారంతో కాలువలో నిండిపోయి నీరు ముందుకు పోవడం లేదు. ప్రస్తుతం ప్రభుత్వం యాసంగి పంటలకు ఎస్సారెస్పీ పరిధిలోని డీ–53 కాలువలకు జనవరి 2 తాటిపల్లి వద్ద నీటిని విడుదల చేస్తున్నారు. కాలువలు ఇలా ఉంటే సాగునీరు పంట పొలాలకు నీరందడం ఎలా అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువలను శుభ్రం చేయాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
వాజిద్ అలీ,డీఈ, నీటిపారుదల శాఖ సెల్ నంబర్: 7386825430

**వాట్సాప్ చేయండి..**

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

## సొసైటీల్లో ఎరువుల తనిఖీ

ఇబ్రహీంపట్నం: మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో, ఎరువుల దుకాణాలలో సోమవారం ఎరువుల నిలువలను ఏవో రాజ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇబ్రహీంపట్నం, యామాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలల్లో ఈ పాస్ మిషన్‌లో ఎరువుల నిలువలను పరిశీలించారు. ఈ సొసైటీల ద్వారా అధిక శాతం ఎరువులను రైతులకు అందిస్తున్నందున ఇప్పటివరకు సప్లయ్ చేసిన ఎరువుల వివరాలు, అమ్మకపు వివరాలు తనిఖీ చేశారు. ఎంఆర్‌పీ కంటే ఎక్కువ రేటుకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ బద్దం గోపి, ఏఈవో వినోద్, సొసైటీల సీఈవోలు మంత్రి సతీశ్, మహేందర్, డీలర్లు పాల్గొన్నారు.

## వలసజీవుల సమస్యల పరిష్కారానికి కృషి

కథలాపూర్: దుబాయిలో ఉంటున్న వలసజీవుల సమస్యల పరిష్కారానికి తమ సంస్థ ఆధ్వర్యంలో కృషి చేస్తామని దుబాయి హెల్పింగ్ హ్యాండ్స్ సేవాసమితి అధ్యక్షుడు యాగండ్ల రమేశ్‌గౌడ్ అన్నారు. కథలాపూర్‌లో సోమవారం మాట్లాడారు. గత 20 ఏళ్లుగా దుబాయిలో ఉంటున్న తెలంగాణవాసులకు వీసా సమస్యలు, ఎమిగ్రేషన్ సమస్యలుంటే అక్కడి అధికారులతో చర్చించి పరిష్కారించామన్నారు. దుబాయిలో మృతిచెందిన తెలంగాణ వాసుల మృతదేహాలను వారి స్వగ్రామాలకు పంపించేందుకు సహకరిస్తున్నట్లు తెలిపారు.

## కొడిమ్యాల ఎస్సైపై ఎస్పీకి ఫిర్యాదు

జగిత్యాలక్రైం: కొడిమ్యాల ఎస్సై సందీప్‌పై అదే మండల కేంద్రానికి చెందిన రాచకొండ రాజేందర్ ఎస్పీ అశోక్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈనెల 4న రాత్రి పది గంటలకు తనపై ఎస్సై, కానిస్టేబుల్ రాకేశ్ అకారణంగా దాడిచేశారని పేర్కొన్నారు. అయితే ఇదే విషయమై ఎస్సై సందీప్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 4న రాత్రి పది గంటల సమయంలో తాము కొడిమ్యాల బస్టాండ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా రాజేందర్ ద్విచక్ర వాహనంపై అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ కనిపించాడని, కొద్దిదూరం వెళ్లి పడిపోయాడని, అతడిని లేపేందుకు ప్రయత్నించిన పోలీసులపై దురుసుగా ప్రవర్తించాడని పేర్కొన్నారు. అతడికి డ్రంకెన్‌డ్రైవ్ పరీక్షలు నిర్వహించగా 149 శాతం ఆల్కాహాల్ వచ్చిందన్నారు. తమ విధులకు ఆటంకం కలిగించడంతోపాటు గ్రామంలో అతివేగంగా వాహనం నడిపి ప్రజలను ఇబ్బంది గురిచేయడంతో కొడిమ్యాల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశామని వివరించారు.

**• క్యాలెండర్ ఆవిష్కరణ**

జగిత్యాలజోన్: ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ క్యాలెండర్‌ను సోమవారం జిల్లా కోర్టులో న్యాయవాదులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డబ్బు లకోష్మరెడ్డి, లీగల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గుగ్గిళ్ల రాజేందర్, అసోసియేషన్ సభ్యులు ఎరుపాటి మహేందర్, కొట్టే మధు, సీహెచ్.నిఖిల్, జె.శశివరుణ్,తిరుపతి, న్యాయవాదులు పాల్గొన్నారు.

## సమాచారం

**దరఖాస్తుల గడువు పొడిగింపు**

జగిత్యాల: 2024–25 విద్యా సంవత్సరానికి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనార్టీ విద్యార్థులు కళాశాలల్లో ఆన్‌లైన్‌లో స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తుల గడువు పొడగించినట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రాజ్‌కుమార్ తెలిపారు. మార్చి 31 వరకు గడువు ఉందని, ప్రిన్సిపల్స్ విద్యార్థులకు తెలియజేయాలని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

**దరఖాస్తుల ఆహ్వానం**

జగిత్యాల: 2024–25 ఆర్థిక సంవత్సరానికి క్రిస్టియన్, మైనార్టీ మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి కుట్టుమిషన్ పథకం కింద దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి ఆర్‌ఎస్.చిత్రు తెలిపారు. నిరుద్యోగ క్రిస్టియన్ మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈనెల 20లోపు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

## సాదాసీదాగా మున్సిపల్ సమావేశం

కోరుట్ల: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం 23 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని చైర్‌పర్సన్ లావణ్య తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, మేనేజర్ శ్రీనివాస్, ప్రవీణ్, శివకుమార్, అరుణ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో కిరాణషాపు దగ్ధం

ధర్మపురి: ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో కిరాణ షాపు దగ్ధమైంది. మండలంలోని జైనా గ్రామానికి చెందిన ఆసం సత్తయ్య కిరాణ కొట్టు నిర్వహిస్తున్నాడు. సోమవారం మధ్యాహ్నం దుకాణానికి తాళం వేసి బయటకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు అంటుకోగా వస్తుసామగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. వాటిలో కిరాణ సామానుతో పాటూ రెండు కూలర్లు,రెండు ఫ్రిజ్‌లు,టీవీ తదితర వస్తువులు దగ్ధమయ్యాయి. సుమారు రెండు లక్షల రూపాయల వరకు ఆస్తినష్టం ఉంటుందని బాధితుడు తెలిపారు. ప్రభుత్వం బాధితుడిని ఆదుకోవాలని మాజీ సర్పంచ్ కుంట సుధాకర్ కోరారు.

## రైతు భరోసా రూ.15 వేలు చెల్లించాలి

మల్యాల: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రైతులకు ప్రతి ఎకరాకు ఏటా రూ.15వేలు ఇవ్వాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.సోమవారం తహసీల్దార్ మునీందర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోందని, వానాకాలం, యాసంగి పంటలకు రైతు భరోసా చెల్లించలేదని, వెంటనే రెండు పంటల నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా రూ.12వేలకు కుదించడం సరికాదన్నారు. కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ బోయినపల్లి మధుసూదన్ రావు, అయిల్నేని సాగర్‌రావు, మాజీ ఎంపీపీ ఎడిపెల్లి అశోక్, పోచంపల్లి రాయమల్లు శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ఎనిమియా ముక్త్ భారత్ కోసం కృషి చేయాలి**

మల్లాపూర్: ఎనిమియా ముక్తి భారత్ కోసం కృషి చేయాలని ఆర్‌బీఎస్‌కే వైద్యరాలు డాక్టర్ మౌనిక అన్నారు. మండలంలోని సాతారం ప్రాథమిక పాఠశాలలో సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలోని 6 నుంచి 14 ఏళ్ల లోపు 110 మంది విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహించామన్నారు. వైద్య పరీక్షలలో వినికిడి లోపం, చదవడంలో ఇబ్బందులను గుర్తించి ప్రత్యేక క్యాంపులో తీసుకెళ్లి మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం భూమేశ్వర్, ఉపాధ్యాయులు, ఆర్‌బీఎస్‌కే సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పొగ తాగితే ప్రమాదకర వ్యాధులు

మెట్‌పల్లిరూరల్: పొగ తాగడం వల్ల ప్రమాదకరమైన వ్యాధులు వస్తాయని మెట్‌పల్లి మండల వైద్యాధికారి అంజిత్‌రెడ్డి అన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. సిగరెట్స్ అండ్ టొబాకో కోట్పా యాక్ట్ 2003 పై అవగాహన కల్పించారు. దీనికి సంబంధించిన పలు విషయాల గురించి వివరించారు. విద్యాసంస్థల దగ్గర్లో సిగరెట్స్, టొబాకో విక్రయాలు చేపట్టకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మహేశ్వర్, ఎంఈవో చంద్రశేఖర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షమీం సుల్తానా,డీటీ రాజ్‌మహ్మద్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

మల్లాపూర్: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తమ మిత్రుడి కుటుంబానికి పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు. మండల కేంద్రానికి చెందిన రామ నర్సయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఆయనతో చదువుకున్న 2000–01 బ్యాచ్ పూర్వ వి ద్యార్థులు సోమవారం బాధిత కుటుంబాన్ని పరా మర్శించి రూ.58 వేల ఆర్థికసాయం అందించారు. భవిష్యత్తులో కూడా ఏ అవసరం ఉన్నా.. ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

## సోమేశ్వర కొండపై భక్తుల సందడి

మల్లాపూర్: మండల కేంద్రంలోని సోమేశ్వర కొండపై సోమవారం భక్తుల సందడి నెలకొంది. శ్రీ కనక సోమేశ్వర స్వామిని దర్శించుకునేందుకు మల్లాపూర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాలు, మండలాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఉదయం నుండే కొండపై అయ్యప్పస్వాములతో పాటు భక్తుల రాక మొదలైంది. కొండపై కోనేరులో పుణ్యస్నానమాచరించి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీ కనక సోమేశ్వర స్వామికి మొక్కులు సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు బండారి రమేశ్–విజయ దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ సంగ గంగరాజం, సభ్యులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడపకూడదు

కోరుట్ల: మైనర్లు వాహనాలు నడపకూడదని ఎస్సై రామచంద్రం గౌడ్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా పట్టణంలోని కేరళ హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించా రు. తల్లిదండ్రులు మైనర్లకు వహనాలు ఇవ్వకూడదన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సి పాల్, కరస్పాండెంట్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**• వారసంత తరలింపు**

బుగ్గారం: మండల కేంద్రంలో ప్రతీ సోమవారం నిర్వహించే వారసంతను వేరే చోటుకు తరలించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న స్థలంలో నూతన ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో మార్కెట్‌ను బస్టాండ్ ప్రాంతానికి తరలించారు. గతంలో స్థానిక లెజెండ్ గ్రూప్ మిత్రబృందం ఆధ్వర్యంలో 2016లో స్థానిక ప్రజల సౌకర్యార్థం వారసంతను ఏర్పాటు చేశారు.ఈ వారసంతకు అనువైన స్థలం ఉంటే క్రయవిక్రయాలకు మరింత సౌకర్యంగా మారే అవకాశం ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.

**• పట్టణ సెంట్రింగ్ లేబర్ సంఘం కార్యవర్గం ఎన్నిక**

మెట్‌పల్లి: పట్టణ సెంట్రింగ్ లేబర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఆకుల లింగారెడ్డి, అధ్యక్షుడిగా పొట్ట ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా దోనకండ లక్ష్మణ్, కోశాధికారిగా అబ్బాస్, లీగల్ అడ్వయిజర్‌గా పుప్పాల లింబాద్రిలను ఎన్నుకున్నారు.

**• మహిళా ఉపాధ్యాయులకు సన్మానం**

మెట్‌పల్లి: పట్టణంలోని బంటుపేటలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సావిత్రీ బాయి పూలే జయంతిని పురస్కరించుకుని సోమవారం విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చే శారు. కార్యక్రమంలో ఇల్లెందుల కృష్ణమాచారి, లక్ష్మీనారాయణ, బాజోజి శ్రీనివాస్, బెజ్జారపు శ్రీధర్ ఉన్నారు.

**• అంగన్‌వాడీ యూనియన్ వ్యవస్థాపక దినోత్సవం**

జగిత్యాలటౌన్: ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ 34వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సోమవారం జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ మాట్లాడుతూ 34ఏళ్ల ఫెడరేషన్ పోరాటాల ఫలితంగానే అంగన్‌వాడీలను ప్రైవేటీకరణ నుంచి రక్షించి, వారి పరిస్థితిని మెరుగుపడిందన్నారు. ఐసీడీఎస్ ప్రైవేటీకరణ ప్రయత్నాలను అడ్డుకునేందుకు మరింత జాగరూకతతో ఉండాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ జిల్లా అధ్యక్షురాలు రజిత, సీఐటీయూ జిల్లా కోకన్వీనర్ కోమటి చంద్రశేఖర్, జయప్రద, మణెమ్మ, దయావతి, రిజ్వానా, జ్యోతి పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు పంపిణీ

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం కొల్వాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సాంఘీకశాస్త్రం బోధించే ఉపాధ్యాయుడు హొడ్నాల రాజశేఖర్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంపదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు ఇతర వస్తువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో నాగభూషణం, హెచ్‌ఎం సత్యరాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మామిడితోటల పరిశీలన

రాయికల్: మండలంలోని భూపతిపూర్‌లో మామిడితోటలను సోమవారం హార్టీకల్చర్ ఆఫీసర్ స్వాతి పరిశీలించారు. మామిడిలో బూడిద తెగులు, తెల్ల పూత దశలో మందుల స్ప్రే విధానం గురించి రైతులకు అవగాహన కల్పించారు.